

దళితులపై దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

వెంకటగిరి జాతర సందర్భంగా దళిత యువకుడు చెంచు కుమార్‌పై మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన పోలీసులపై చర్య తీసుకోవాలని కేవీపీఎస్ నాయకులు రెడ్డిపల్లి సురేష్, అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉత్సవంలో పీకలు ఊదడం సాంప్రదాయంగా సాగుతున్న తరుణంలో పోలీసులు వచ్చి అడ్డుకోవడం అవివేకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జాతరలో ఇవన్నీ మామూలే అని చెప్పిన చెంచు కుమార్ పై మూకుమ్మడిగా దాడి చేసి రక్త గాయాలు చేయడం దుర్మార్గమైన చర్యని మండిపడ్డారు. జిల్లా ఎస్పీ సత్వరమే స్పందించి దళిత యువకుడిపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోని పక్షంలో శనివారం వెంకటగిరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు వెల్లడించారు.

'రియల్' రిజి'స్ట్రార్'

రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ పోస్టుకు భలే పోటీ
రూ.2 కోట్లకు పైనే డిమాండ్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి జిల్లా ఏర్పడిన తరువాత రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ పోస్టుకు ప్రాధాన్యత పెరిగింది. గతంలో పనిచేసిన సబ్ రిజిస్ట్రార్లు భారీఎత్తున ముడుపులు చెల్లించి ఈ పోస్టుల్లో చేరారన్న చర్చ నడిచింది. అంతేస్థాయిలో వారిపై అవినీతి ఆరోపణలూ వెల్లువెత్తాయి. వైసిపి హయాంలో సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన ఆనందరెడ్డిపై అప్పట్లో పలు ఆరోపణలూ వచ్చాయి. ప్రభుత్వ భూముల విలువ 400 శాతం పెంచేయడమే కాకుండా, వివాదాస్పదమైన భూములను రిజిస్ట్రేషన్ చేశారన్న ఆరోపణలతో ఆయనను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. తరువాత ఆయన స్థానంలో కడప జిల్లా హేమలత చేరారు. ఆమె కూడా ఏ ఒక్క రిజిస్ట్రేషన్ ముడుపులు లేకుండా చేయలేదన్న విమర్శలను మూటగట్టుకున్నారు. ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ రూపంలో రావాల్సిన ఫీజులు దాదాపు 20 లక్షలు చెల్లించకుండానే స్వాహా చేసిన విషయమూ అప్పట్లో వెలుగులోకి వచ్చింది. ఈ కార్యాలయంలో దళారులదే హవా. డికెటి స్థలాలతో పాటు కాల్వ పోరంబోకు, కుంట పోరంబోకు, అటవీ స్థలాలు, 22ఎ పరిధిలో ఉన్న స్థలాలూ రిజిస్ట్రేషన్ చేయించడంలో ఇక్కడి దళారులు అందెవేసిన చేయి. అవినీతి నిరోధక శాఖ అధికారులు సైతం ఎన్నోమార్లు దాడులు చేసి, డబ్బులు సీజ్ చేశారే తప్ప చర్యలు శూన్యమనే చెప్పాలి. రేణిగుంట మండలంలో ఇండస్ట్రియల్ బెల్ట్ ఉంది. అనేక ఫ్యాక్టరీలు ఉన్నాయి. విద్యాసంస్థలూ ఉన్నాయి. విమానాశ్రయ చుట్టుపక్కల భూములకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఇక్కడ రోజుకు 25-40 రిజిస్ట్రేషన్లు జరుగుతూ ఉంటాయి. భూముల మార్కెట్ వాల్యూని బట్టి రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు మామూళ్ల రూపంలో ఒక శాతం వారికి ఇస్తేనే రిజిస్ట్రేషన్లు చేస్తారంటే అవినీతి ఏ విధంగా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఉన్నతాధికారులకు తెలిసినా షరా'మామూలే'.. ప్రస్తుతం ఇంతటి ప్రాధాన్యత గల రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ పోస్టు ఖాళీగా ఉండటం అక్రమార్కుల పోటీకి తెరలేచింది. రూ.2 కోట్లకు పైనే ఈ పోస్టు రేటింగ్ ఉందని విశ్వసనీయ సమాచారం. మరి ఏ రిజిస్ట్రార్ దక్కించుకుంటారో మరి

> కొన్ని పోస్టులు అక్రమాలకు కల్పతరువు.. రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ పోస్టు కూడా అలాంటిదే.. ప్రస్తుతం ఈ పోస్టు ఖాళీగా ఉంది. ఈ పోస్టు కోసం తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన సబ్ రిజిస్ట్రార్లు ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు. ఈ పోస్టు దాదాపు రెండు కోట్లు పలుకుతుందంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుతం ఆశావాహులు ఎంఎల్‌ఎలు, మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

అన్నప్రసాదం, పారిశుధ్యానికి పెద్దపీట

శ్రీవారి బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై ఈవో సమీక్ష

ప్రజాశక్తి -తిరుమల

తిరుమలలో అత్యంత ప్రతిష్టాత్మకమైన శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు వారం కంటే తక్కువ సమయం ఉన్నందున, తొమ్మిది రోజుల పాటు ఉత్సవాల ఏర్పాట్లను, టీటీడీలోని అన్ని విభాగాలపై టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి సమీక్షించారు. తిరుమల అన్నమయ్య భవనంలో వార్షిక బ్రహ్మోత్సవాల తుది సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్‌వో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ అన్ని శాఖల ఏర్పాట్లలో ఎలాంటి రాజీ ఉండకూడదని, అన్నప్రసాదం, ఆరోగ్య విభాగాలు రెండు ముఖ్యమైన విభాగాలుగా ఒకదానికొకటి సమన్వయం చేసుకుని దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. "అన్నప్రసాదం వడ్డించడం పూర్తయిన వెంటనే, చెత్తను తొలగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ఆలస్యం చేయకుండా ఆరోగ్య శాఖ పారిశుధ్య కార్మికులను ఆదేశించాలని సూచించారు. అనంతరం ఇంజినీరింగ్ పనులు, శ్రీవారి ఆలయం, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ, గార్డెన్, ఫారెస్ట్‌లు, నత్యం, భజన బందాలు, రవాణా, గోశాల, మెడికల్ విభాగాలను ఈవో పరిశీలించారు. శ్రీవారి సేవకుల సేవలను ఆయా విభాగాలు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎల్‌వో వరప్రసాద్, సిఈ సత్యనారాయణ, ఎఫ్ఎసిఎఓ బాలాజీ పాల్గొన్నారు.



తిరుమలకు పుంగనూరు నుంచి పాదయాత్ర

తిరుమల పవిత్రతను కాపాడేందుకే పాదయాత్ర : రామచంద్ర యాదవ్

ప్రజాశక్తి -పుంగనూరు

తిరుమల పవిత్రతను కాపాడి హైందవ ధర్మం పునరుద్ధరణకు, శాస్త్రోక్తంగా స్వామి వారి సేవలు నిర్వహించాలని బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఉన్నారు. స్థానిక హనుమంతురాయి దిన్నెలో ఉన్న విరా ఆంజనేయ స్వామి ఆలయంలో మఠాధిపతులు, పీఠాధిపతులు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల పవిత్రతను కాపాడడానికి తిరుమల పరిరక్షణ పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు యదిరాజు రామనాథ చిన్న జీయర్ స్వామి, అయోధ్య శ్రీ హనుమాన్ మఠాధిపతి కళ్యాణ్ దాస్, స్వరూపానంద సరస్వతి, యాదవ నంద సరస్వతి పాల్గొన్నారు. శుక్రవారం రాత్రికి ఈ యాత్ర సోమలకు చేరుకుంది.

'వారాహి' బహిరంగ సభను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

అక్టోబర్ మొదటి వారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుమలలో పర్యటించనున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పర్యటనల విజయవంతంపై ఎన్డీఏ కూటమి నాయకులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అధ్యక్షతన శుక్రవారం ఉదయం ఓ ప్రైవేట్ హోటల్ లో సమావేశమైయ్యారు. బ్రహ్మోత్సవాల మొదటి రోజైన అక్టోబర్ 4వ తేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీవారికి పట్టువస్త్రాలు సతీసమేతంగా సమర్పించనున్నారు. రేణిగుంట విమానాశ్రయంలో చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలకాలని సమావేశం నిర్ణయించింది. అలాగే ప్రాయశ్చిత్త దీక్షలో ఉన్నజనసేన అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అక్టోబర్ 2వ తేది సాయంత్రం 4గంటలకు రేణిగుంట విమానాశ్రయంకు చేరుకోనున్నారు. ఐదు గంటలకు అలిపిరి పాదాల మండపం నుంచి కాలినడకన తిరుమలకు చేరుకుంటారు. 3వ తేదీ ఉదయం శ్రీవారిని పవన్ కళ్యాణ్ దర్శించుకుంటారు. మూడవ తేది సాయంత్రం తిరుపతిలో జరిగే వారాహి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పాల్గొన్నారు.

రాయల్‌కోటలో 'లైట్ అండ్ సౌండ్' షో వెలుగులు

చంద్రగిరి కోటలో లైట్ అండ్ సౌండ్ షో

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి)

చంద్రగిరి రాయలకోటలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని 'లైట్ అండ్ సౌండ్ షో' పున్నప్రారంభమయ్యింది. శుక్రవారం సాయంత్రం ప్రపంచ పర్యాటక దినం పురష్కరించుకుని చంద్రగిరి క్లాక్ టవర్ సెంటర్ నుండి చంద్రగిరి కోట వరకు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో, ప్రజలతో కలిసి హెరిటేజ్ వాక్ ర్యాలీని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగ అభివద్ధికి మెరుగైన అవకాశాలు ఉన్నాయన్నారు. తిరుపతి జిల్లాలో తిరుమల శ్రీవారి దేవాలయం, శ్రీకాళహస్తి తదితర పుణ్య క్షేత్రాలు, బీచ్ రిసార్ట్ లు, జలపాతాలు తదితర పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. ఆ తర్వాత వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జెసి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అనంతరం సుమారు 3.50 కోట్లతో ఏర్పాటు చేసిన చంద్రగిరి సౌండ్ అండ్ లైట్స్ షో ను జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రారంభించారు. త్వరలోనే ఫుడ్ కోర్టు, బోటింగ్ ఏర్పాటు చేయనున్నారని, సౌండ్ అండ్ లైట్స్ ఏర్పాటుతో కలిపి సుమారు రూ.6 కోట్లు మొత్తం ప్రాజెక్టు విలువ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటిడిసి డివిఎం గిరిధర్ రెడ్డి, ఈఈ సుబ్రమణ్యం, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్ర నాథ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వి. శేఖర్, చంద్రగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న జేసీ

పిల్లల వ్యక్తిత్వానికి సృజనాత్మకతే మూలం: డిఇఓ శేఖర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

పిల్లల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి వారిలో భాషా సామర్థ్యాలను వెలికి తీసి సృజనాత్మకంగా ఆలోచించేలా తీర్చిదిద్దాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్ సూచించారు. శుక్రవారం మంగళం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళం (ట్రెండ్స్) పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు నెమిలేటి కిట్టన్న ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవుల నాయుడు అధ్యక్షతన బాలకథానిధి పుస్తకావిష్కరణ, అష్టవదానం కార్యక్రమానికి డిఇఓ ముఖ్యఅతిథిగా హాజరై పిల్లలు రాసిన బాల సాహిత్య కథల పుస్తకం బాలకథానిదిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అష్టావధానం కార్యక్రమానికి సమన్వయకర్తగా శతావధాని ఆముదాల మురళి వ్యవహరించగా, నిషిద్ధాక్షరి గోవిందయ్య, సమస్య మన్నవ గంగాధర ప్రసాద్, దత్తపది రాధామదన, వర్ణన యువశ్రీ మురళి, పురాణ పఠనం ఆమూరి సుబ్రమణ్యం, న్యస్తాక్షరి డాక్టర్ నెమిలేటి కిట్టన్న , ఆశువు డాక్టర్ దుర్గ, అప్రస్తుత ప్రసంగం వెంకటరమణలు అడిగిన ప్రశ్నలకు తగిన సమాధానాలు పద్యరూపంలో చెప్పారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఉపవిద్యాశాఖాధికారి బాలాజీ, ఎంఈఓ భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

అనస్థీషియోలాజిస్ట్‌ల 33వ రాష్ట్ర సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి- తిరుపతి

ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియోలాజిస్ట్‌ల 33వ రాష్ట్ర స్థాయి సదస్సు తిరుపతిలోని ఓ ప్రైవేటు కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సులో ' మెకానికల్ వెంటిలాషన్ డిఫికల్ట్ ఎయిర్‌వే అల్ట్రాసౌండ్ గైడెడ్ నర్వ్ బ్లాక్స్ ' అనే అంశంపై వర్క్‌షాపును నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు 5 వర్క్‌షాప్‌లను నిర్వహించగా దాదాపు 300 మంది ప్రతినిధులు హాజరై సుదీర్ఘంగా పలు కీలక అంశాలపై చర్చించారు. నేషనల్ అకడమిక్ ఛైర్మన్ డాక్టర్ ఎంవి భీమేశ్వర్, ఐఆర్‌సిఎఫ్ ఛైర్మన్ ఉన్ఎస్సి చక్రరావులు హాజరై సదస్సులో కీలకోపన్యాసం చేశారు. ఈ సదస్సులో డాక్టర్ అచ్యుత్, డాక్టర్లు కామేశ్వరరావు, ఠాగోర్, కుచేలబాబు, సూరిశెట్టి, రాధ, ప్రదీప్, జిసి మెంబర్ డాక్టర్ కృష్ణారెడ్డిలు హాజరై వివిధ అంశాలపై ప్రసంగించారు. శనివారం ఉదయం కాన్ఫరెన్స్‌ను నిర్వహిస్తున్నామని, దాదాపు 1000 మందికి పైగా ప్రతినిధులు ఈ సదస్సులో భాగస్వామ్యమై కీలక వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించనున్నట్లు అనస్థీషియా డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ పేర్కొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు శిక్షణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన విభాగం, బయో సైన్స్ అండ్ సెరికల్చర్, న్యాయ విభాగాలు సంయుక్తంగా రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (రూస)మంజూరు చేసిన ప్రాజెక్టులో భాగంగా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై గత మూడు రోజులుగా వేమూరులో మహిళలకు శిక్షణ అందించారు. ఈ ముగింపు కార్యక్రమంలో ప్రాజెక్ట్ ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ నీరజ మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా మహిళలు బీజామతం, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, వర్మి కంపోస్టు తయారీలతో పాటుగా, క్రిమి సంహారక కషాయ తయారీ విధానాలను, వినియోగించే పద్ధతులను, వాటి ఆవశ్యకతను,సేంద్రీయ ఉత్పత్తులకు వున్న గిరాకీనీ అర్థం చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంలో సహకారాన్నందించిన డిఆర్‌డిఏ ఇన్చార్జి పిడి డాక్టర్ ప్రభావతికి, ఏ పి సి ఎన్ ఎఫ్ పట్టాభి రెడ్డికి, షణ్ముకంకు, అయ్యప్ప నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

'ఆదిమూలంపై సస్పెన్షన్ ఎత్తేయాలి'

బిఎన్ కండ్రిగ : కుళ్లు కుతంత్ర రాజకీయాలు ఢీకొని ఎంఎల్ఎ ఆదిమూలం కడిగిన ఆణిముత్యంలా బయటపడ్డారని, అధిష్టానం సస్పెన్షన్ ఎత్తేయాలని దళితులు ప్రార్థించారు. బస్టాండ్ ఆవరణలో మునిచంద్రనాయుడు, పెంచలయ్య, కత్తిధర్మయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

జాతీయస్థాయిలో రన్నరప్‌గా బాలురు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పరిశీలన గృహం, ప్రత్యేక గహాలలో ఉన్న బాలురకు నయి దిశా సామాజిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆన్లైన్ చెస్ పోటీలలో తిరుపతి ప్రభుత్వ పరిశీలన గృహం బాలురు రన్నరప్ గా నిలిచారని పర్యవేక్షణ అధికారులు షణ్ముఖి రావు, త్రినాథ్ రావు, శరత్ బాబు తెలిపారు. శుక్రవారం మంగళం పరిధిలోని ప్రభుత్వ పరిశీలన గృహంలో ఆన్లైన్ ద్వారా జరిపే ఈ చెస్ పోటీలను పర్యవేక్షించడానికి ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ ఆర్బిటర్ మల్లికార్జున్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తరపు నుండి తిమ్మప్పను నియమించారు. ఆన్లైన్ చెస్ పోటీలలో ప్రభుత్వ బాలుర పరిశీలన గహం టీమ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో రన్నరప్ గా నిలిచారు. ఈ సందర్భంగా బాలుర టీమ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఇన్స్ పెక్టర్ సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రొబేషన్ అధికారి లక్ష్మీపతి, ఉప పర్యవేక్షణ అధికారి శ్రీధర్, మోహన్ పాల్గొన్నారు.

విజేతలుగా బాలురు

పారిశుధ్యంపై వీధినాటక ప్రదర్శనలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన పెంచడానికే నాటక ప్రదర్శనలు ఇస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. స్వచ్ఛతహి సేవా కార్యక్రమాల్లో భాగంగా నగర పాలక సంస్థ పరిధిలోని ప్రకాశం పార్కు, వైకుంఠపురం ఆర్చ్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తూ నాటక ప్రదర్శనలు నిర్వహించారు. తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం వలన కలిగే లాభాల తెలుపుతూ చిన్నారులు ప్రదర్శించిన నాటకం విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాల్లో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఆర్. ఓ. సేతుమాదవ్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, మెప్మా కష్ణవేణి, మస్తాన్, మిమిక్రి కళాకారుడు విజయకుమార్, వే ఫౌండేషన్ అంకయ్య ఉన్నారు.

సురుటుపల్లి ఆలయ ఈవో లత బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - నాగలాపురం

సురుటుపల్లి శ్రీ సర్వ మంగళ సమేత శ్రీ పల్లి కొండేశ్వర స్వామి దేవస్థానం ఈవోగా లత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె ప్రస్తుతం పిచ్చాటూరు మండలం రామగిరి శ్రీ వాల్మీకేశ్వర స్వామి ఈవోగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా లత మాట్లాడుతూ ఆలయ అభివద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని తెలిపారు.

నేడు సుప్రీం ప్రధాన న్యాయమూర్తి రాక

తిరుపతి టౌన్ : భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డా. ధనంజయ వై. చంద్రచూడ్ 28, 29 తేదీలలో తిరుపతి జిల్లాలో పర్యటించనున్నారని, అలాగే జాయింట్ పార్లమెంటరీ కమిటీ, నేషనల్ లెవెల్ మానిటరింగ్ కమిటీల పర్యటనల నేపథ్యంలో సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి ఎలాంటి చిన్న పొరపాటుకు తావివ్వకుండా విజయవంతం చేయాలని తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు.

స్విమ్స్‌లో మాస్టర్ హెల్త్ చెకప్ ప్యాకేజీలు

ప్రజాశక్తి - తిరుపతి

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నందు కమ్యూనిటి మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో పేషంట్ల సౌకర్యార్థం వివిధ రకాలైన మాస్టర్ హెల్త్ చెక్అప్ ప్యాకేజీలను అందుబాటులోకి తెచ్చినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. పురుషులకు 5,900, స్త్రీలకు 6,500, కార్డియాలజీ క్లినిక్‌కు రూ.2.100 అని పేర్కొన్నారు. వివరాలకు 94412398362 సంప్రదించాలని పేర్కొన్నారు.

ఒకరు తవ్వాలని..మరొకరు వద్దని..!

టిడిపి నాయకుల్లోనే ద్వంద్వవైఖరి
'సాగరమాల' కాంట్రాక్టుపై వ్యతిరేకత
చెరువులు ధ్వంసం చేస్తున్నారని ఆవేదన

ప్రజాశక్తి - కోట

సాగరమాల నిర్మాణ కాంట్రాక్టర్లు 'స్థానికంగా' చెరువులను విధ్వంసం చేస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. రోడ్డు నిర్మాణానికి కోట పరిధిలోని పలు పంచాయతీల్లోని చెరువుల్లో మట్టి తరలించుకోడానికి గ్రామ సభల్లో ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంది. ఒప్పందం కుదిరిన చోట తవ్వుకోవాలి. అయితే కొన్ని గ్రామాల్లో సహజ వనరులు ధ్వంసం అవుతున్నాయని, చెరువుల్లో మట్టిని తరలించరాదని అడ్డుకుంటున్నారు. అయితే టిడిపిలోనే ద్వంద్వవైఖరి కనిపిస్తోంది. గురువారం జరిగిన ఘటనే తాజా ఉదాహరణ.

గురువారం కోట మండలంలోని ఉత్తమ నెల్లూరు తాటిగుంట చెరువులో స్థానిక నాయకుల అండదండలతో మట్టిని తరలించడానికి హిటాచీని ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు పొక్కాళి బ్రదర్స్ సుధాకర్‌శెట్టి, బాలాజీశెట్టి ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి వెళ్లి తాటిగుంట చెరువు దగ్గర మట్టి తరలించరాదని అడ్డుకున్నారు. టిడిపి సీనియర్ నాయకులు జంగిడి కిష్టయ్య సాగరమాల రోడ్డు కాంట్రాక్టర్లతో మాట్లాడుకుని మట్టి తరలింపుకు హిటాచి, భారీ టిప్పర్లు చెరువు దగ్గరకు తీసుకెళ్లారు. ఇరువురూ టిడిపిలోనే ఉన్నా పొంతన లేకుండా వ్యవహరించడంతో గ్రామస్తులు ముక్కున వేలేసుకున్నారు. ఒకరు సహజ వనరులు పాడైపోతాయని అడ్డు చెబుతుండటం, అదే పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు కాంట్రాక్టర్‌కు మద్దతుగా మాట్లాడటంతో గ్రామస్తులు అవాక్కయ్యారు. పొక్కాళి బ్రదర్స్ మాట్లాడుతూ చెరువులో మూడు అడుగులు మాత్రమే ఒండ్రుమట్టి ఉందని, ఆపైన ఇసుక వస్తుందని, మట్టిని తరలిస్తే వర్షంతో నిండాల్సిన చెరువు పూర్తిగా ఇసుకలోకి నీరు ఇంకిపోయి పంటలకు, పశువులకు నీరు లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. సీనియర్ నాయకుడు జంగిడి కృష్ణయ్య మాట్లాడుతూ నాయకులు, అధికారుల అనుమతితోనే మట్టి తరలించేందుకు సిద్ధం చేసుకున్నామన్నారు. అవసరమైతే గ్రామ పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని హామీ ఇస్తానన్నారు. ఈ విషయమై ఇరిగేషన్ ఎఇ మునిరత్నంను వివరణ కోరగా సాగరమాల రోడ్డు నిర్మాణానికి చెరువు నుండి మట్టిని తరలించడానికి ఇంకా అనుమతులు రాలేదన్నారు.

గతమెంతో ఘనకీర్తి

ఎన్టీఆర్ మానస పుత్రిక 'స్విమ్స్'

ప్రజాశక్తి- తిరుపతి

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు మానసపుత్రికగా, టిటిడి సారథ్యంలో 1993లో ఏర్పాటైన స్విమ్స్ దినదినాభివృద్ధి చెందుతూ రాయలసీమలోనే ఏకైక సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చెందింది. తిరుమల తిరుపతి దేవస్థానం సైతం శ్రీవారి భక్తులు, యాత్రికుల సౌకర్యాల తర్వాత అంతటి ప్రాధాన్యతను విద్యా, వైద్య రంగాలకు ఇవ్వడంతో అనతికాలంలోనే ఆర్థికంగా స్విమ్స్ పరిపుష్టిని సాధించింది. అత్యాధునిక వైద్య పరిశోధనా, విజ్ఞాన సంస్థగా ఆవిర్భవించింది. ఆధునిక వైద్యం ప్రైవేటీకరణ అయినప్పటికీ దాదాపు మూడున్నర దశాబ్దాలుగా పేద, మధ్యతరగతి వర్గాల వారికి అతితక్కువ ఖర్చులతోనే కార్పొరేట్ వైద్యాన్ని చేరువచేసింది. 'శ్రీ బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని' పథకం ద్వారా ఓపీలకు ఫీజులు చెల్లించుకోలేని నిరుపేదల కోసం ప్రతి ఆదివారం ఉచిత క్లినిక్‌లను నిర్వహించేది. మూర్ఛరోగానికి మందే లేదు అనే రోజుల్లోనే..ఎపిలెప్సీకి మందులే కాదు..ఖచ్చితమైన చికిత్సా ఉందంటూ నిరూపించింది. నెలలో ప్రతి మూడో ఆదివారమూ ఉచిత ఎపిలెప్సీ క్లినిక్‌లను (250 కి పైగా) నిర్వహించి మందులను ఇస్తూ..రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని 93వేల మంది మూర్ఛరోగుల పాలిట కల్పవృక్షంగా మారి వారి జీవితాల్లో వెలుగులు నింపింది. దాదాపు 11,360 మందికి పైగా నిరుపేద రోగులకు శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టు ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించి 'ప్రాణదానం' చేసింది.

'ప్రజాశక్తి' కథనాలపై 'స్విమ్స్' వివరణ

ప్రజారోగ్య ప్రస్థానంలో పేదరోగులకు పెన్నిధిగా ఉంటూ ఎంతో ఉదారంగా వ్యవహరించిన స్విమ్స్ నేడు కొన్ని డిపార్టుమెంట్లలో ఆ బాధ్యతల నుంచి క్రమేపీ తప్పుకుంటుండడంతో ..'ప్రజాశక్తి'లో గత మూడు రోజులుగా ' నెఫ్రో ప్లస్ లైఫ్ లెస్', ' పక్కా కమర్షియల్', ' రోగుల్లారా..రాకండి ' అంటూ వరుస కథనాలను ప్రచురించింది. అయితే ఈ కథనాలపై స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ స్పందించి, వీటన్నింటిపైనా వివరణ ఇస్తూ.. డయాలసిస్ రోగులకు నెఫ్రోప్లస్ ద్వారా మరింత మెరుగైన సేవల్ని అందించేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. డయాలైజర్ వల్ల రోగులు ఇన్ఫెక్షన్ బారిన పడకుండా పలుజాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే అర్హులైన పేదవారికి ఉచిత వైద్యం అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ, ప్రాణదానం, బాలాజీఆరోగ్యవరప్రసాదిని పథకాలనూ అమలుచేస్తున్నామని, ఎపిలెప్సీ లాంటి క్యాంపులనూ క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు స్విమ్స్ యంత్రాంగం కృషిచేస్తోందని ప్రకటించారు.

రాష్ట్ర స్థాయి పరుగు పందేలకు పుష్పరేఖ

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండలంలోని ఉస్తికాయలపెంట పంచాయతీలోని ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎస్ పుష్పరేఖ రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చెంగల్రాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు జిల్లా స్థాయి అండర్ 14 పోటీలలో400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనందుకు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పుష్ప రేఖకు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణ

ప్రజాశక్తి-చిట్టమూరు: మండల పరిధిలోని ఆరూరు పంచాయతీలో కూతవేటు దూరంలో ఉన్న సర్వే నెంబరు 140లో ఐదు ఎకరాల 60 సెంట్లు ఎర్రానిగుంట వుంది. దాని పరిధిలో సుమారు ప్రభుత్వం మంజూరు చేసిన 60 ఎకరాల సిజెఐఎఫ్ఎస్ భూమి వుంది. ఆ భూమిలో కొంతమంది నిరుపేదలు వరి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఎర్రానిగుంట కట్ట కింద 146/1 లో రెండు ఎకరాల 30 సెంట్లు మందబైలు భూమి వుంది. ఈ భూమిపై కన్నేసిన ఓ వ్యక్తి ఆక్రమించాడని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. తాతల ముత్తాతల కాలం నుండి మందబయలుగా ఉన్న ప్రభుత్వ భూములపై కన్ను వేసిన ఆ వ్యక్తి యథేచ్ఛగా భూములను ఆక్రమిస్తున్నాడని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి మంద బైలు భూములు ఆక్రమణ నుండి రక్షించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమి

'స్వచ్ఛత హి సేవ'కు సహకరించాలి: ఎంపిడివో

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్వచ్ఛత హి సేవలో ప్రజలు భాగస్వామ్యులై సహకరించాలని ఎంపీడీవో వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. గూడూరు మండల పరిధిలోని కొండ గుంట గ్రామంలో స్వచ్ఛత హిసేవా , స్వర్ణాంధ్ర -2047పై శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు నీటి కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలు, బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల సంభవించే వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత: కమిషనర్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం అందరి బాధ్యత అని పుత్తూరు మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ తెలిపారు. స్వచ్ఛత హి సేవలో భాగంగా మున్సిపల్ శాఖ, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పుత్తూరు మున్సిపల్ పార్కులో శుక్రవారం పిచ్చి మొక్కలు, గడ్డి, చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ, ఇన్‌ఛార్జి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మోహన్, వార్డు సచివాలయ సెక్రటరీలు, పారిశుధ్య కార్మికులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: నారాయణవనం మండలం గ్రామపంచాయతీలో 'స్వచ్ఛత హి సేవను ఈవో షణ్ముఖం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీ నిర్వహించ తదనంతరం మానవహారం, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో డివైఇఓ ఏంఇవో ప్రభాకర్‌రాజు, ఎంపీడీఓ కృష్ణమూర్తి, ఈఓపీవర్‌డివేనయ్య, ఏపీఎం, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీ సర్పంచి బూదూరు వెంకటమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమ రావు, పంచాయతీ కార్యదర్శి ఇందిర, ఉప సర్పంచ్ మునిరాజా, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడిపి కరపత్రాల పంపిణీ

కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కొణత నేరి లో శుక్రవారం తొట్టంబేడు మండల టిడిపి అధ్యక్షులు గాలి మురళీ నాయుడు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తమది ప్రజా మన్ననలు పొందిన మంచి ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రతినెల ఒకటవ తేదీ పింఛన్ల పంపిణీ, నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం, ప్రతినెల 1వ తేదీన ఉద్యోగులకు జీతాలు చెల్లించడం, రైతులకు ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతలను ఆదుకోవడం, స్థానిక సంస్థలకు కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోయడం, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్ లను ప్రారంభించడం, ల్యాండ్ టైటిల్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడం కూటమి ప్రభుత్వ పాలనలో మైలు రాయిలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు, పంచాయతీ కార్యదర్శి జలజ, సచివాలయ పోలీస్ చిత్ర, సర్వేయర్ ఆరిఫ్, శీను, రాజేంద్ర, కస్తూరయ్య పాల్గొన్నారు.

అభివృద్ధికి తోడ్పాటు గ్రామ సభలు

ప్రజాశక్తి - ఓజిలి : గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడంతో గ్రామ అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాలు ఏర్పడతాయని సర్పంచ్ యకశిరి రమణమ్మ తెలిపారు. మండల పరిధిలోని గ్రద్దగుంట గ్రామంలో ఎంఈఓ టు చంద్రశేఖర్ , పంచాయతీ కార్యదర్శి రేణుకమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. స్వచ్ఛతా హి సేవ , మన ఇల్లు మన గౌరవం , విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ , ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలపై గ్రామస్తులు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కావలసిన పనులను గుర్తించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

విజయ్ కుమార్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి - క్యాంపస్ : ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో భాగంగా అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఊక విజయ్ కుమార్‌కు టిడిపి నాయకులు, యూనివర్సిటీ ఉద్యోగులు ఘన సత్కారం చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్ని, సిఎం చంద్రబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు కల్లూరు విష్ణువర్ధన్ రెడ్డి, డిఓపి డైరెక్టర్ వుకా రమేష్ బాబు, కల్చరల్ కోఆర్డినేటర్ పత్తిపాటి వివేక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పోకనాటి హరికృష్ణ యాదవ్, ఉదయ్, నాధముని, రాజశేఖర్ పాల్గొన్నారు.

'షార్'లో కనీస వేతనాలివ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - సూళ్లూరుపేట: షార్‌కార్మికులకు కాంట్రాక్టర్లు కనీస వేతనం చెల్లించడం లేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందార్పు మురళి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రం 'ఈ మార్కెటింగ్' ప్రవేశపెట్టిన తరువాత దేశ నలుమూలల నుంచి కాంట్రాక్టర్లు శ్రీహరికోటకు వస్తున్నారన్నారు. ఈ కాంట్రాక్టర్లు ఫిక్స్‌డ్ రేట్లకు, రేటు కాంట్రాక్టు అంటూ రకరకాల కాంట్రాక్టు పేరుతో ఉన్న కార్మికులకు పేమెంట్లు సరిగ్గా జరగడం లేదన్నారు. చిన్న చిన్న కాంట్రాక్టర్లు జిమ్‌లో ఇమడకక పోతున్నారన్నారు. విజన్ కాంట్రాక్టర్ విడివి ఇవ్వలేదన్నారు. కార్మికులు అడిగితే కోర్టులో తేల్చుకోండంటున్నారన్నారు. ఈ విషయమై ఇస్రో చైర్మన్‌కు మెయిల్ ద్వారా వినతిపత్రం పంపినట్లు తెలిపారు.

కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్: రైల్వే స్టేషన్లో పనిచేసే శానిటేషన్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని గూడూరు రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నరసింహులు పేర్కొన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావుకు శానిటేషన్ కార్మికులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే స్టేషన్‌లో పనిచేసే శానిటేషన్ కార్మికులకు జీతాలు ప్రతి నెల సక్రమంగా చెల్లించాలన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ ను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగి శివకుమార్, సురేష్, బివి రమణయ్య, అడపాలప్రసాద్ పాల్గొన్నారు.

స్విమ్స్‌లో ఫిజియోథెరపి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల పార్కులో ఫిజియో విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కాలేజ్ ఆఫ్ ఫిజియో థెరపి విద్యార్థులు డ్రాయింగ్, స్కిట్ పోటీలో ప్రథమ, ద్వితీయ బహుమతులు అందుకున్నట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. కె తనూజ, పి మనిక్యశ్రీ, జె ధ్రువ, జెబీ స్వరూప, మేఘన, అభినయలు బహుమతులను పొందినట్లు తెలిపారు. ఫిజియోథెరపి ప్రిన్సిపల్ డాక్టర్ కె.మాధవి, డాక్టర్ శాంతి పాల్గొన్నారు.

పర్యాటకంపై అవగాహన ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - క్యాంపస్ : ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఎన్‌సిసి క్యాడెట్లతో 2 ఐకానిక్ కంపెనీ ఆధ్వర్యంలో ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి అలిపిరి వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు పర్యాటక రంగంపై ప్రజల్లో విస్తృతమైన ప్రచారం ద్వారా అవగాహన తీసుకురావాలన్నారు. తిరుపతి, తిరుమల, చంద్రగిరి వంటి పలు చుట్టుపక్కల ప్రదేశాల్లో పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేకమైన ఎగ్జిబిషన్ నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు పర్యాటక రంగంపై ఆసక్తిని పెంపొందించేందుకు ర్యాలీని నిర్వహించామని, ప్రజల్లో పర్యాటక రంగంపై విస్తృతమైన అవగాహన కోసం ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. టిటిడి ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాల లో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. కాలేజీలోని టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్ మెంట్ శాఖ, హిస్టరీ విభాగాల ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు తిరుపతి పట్టణంలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ పరమేశ్వర, విభాగాధిపతులు డాక్టర్ ఎన్ జగదీష్ కుమార్, కత్తి భాస్కరన్, అధ్యాపకులు డాక్టర్ ఎన్ వినోద్, ఎం. ప్రధా, ప్రియాసింగ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాలుగా సహకార సంఘాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రైతు సేవా కేంద్రాలుగా సహకార సంఘాలు నిలుస్తున్నాయని అఫిషియల్ పర్సన్ ఇన్‌ఛార్జ్ రవిబాబు పేర్కొన్నారు. తొట్టంబేడు మండలంలోని తంగేళ్లపాళెం సహకార సంఘం కార్యాలయ అవరణలో శుక్రవారం బ్యాంకు మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగింపునకు తక్కువ గడువు ఉన్నందున రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి సహకార సంఘాలను లాభాలబాటలో నడిపించేలా కృషి చేయలన్నారు. రైతులను ఆర్థికంగా పరిపుష్టం చేయడానికి ఇప్పటికే రుణాలు ఇవ్వడం, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అందిస్తున్నామన్నారు. సభలో కొన్ని నూతన పనుల ఆమోదానికి రైతుల సలహాలు స్వీకరించారు. రెండు సంవత్స రాలుగా లావాదేవీలు జరపని సభ్యులను తొలగించారు. ఈ కార్యక్రమంలో సీఈవో చిరంజీవి రెడ్డి, అమరవేలు, మురళీమోహన్ కృష్ణ, పర్యవేక్షకులు శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి రవిబాబు

ఆక్రమణ భూములు స్వాధీనం చేసుకోవాలి: టిడిపి

ప్రజాశక్తి -కోట : కోట మండలం కేశవరం గ్రామంలో సర్వే నెంబర్ 308, 309, 310 లలో ఉన్న ప్రభుత్వ భూమిని పలువురు భూస్వాములు ఆక్రమించుకుని ఉన్నారని శుక్రవారం కోట తహశీల్దారు కె జయ జయ రావుకు టీడీపీ నాయకులు చాపల శ్రీనివాసులు, పి వేణు, నాగూర్ లు కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం తహశీల్దారు కెజయ జయరావు ఆయా భూములను పరిశీలించి న్యాయం చేస్తామని వారికి తెలిపారు.

శివప్రసాద్‌కు డాక్టరేట్



ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్వియు సైన్స్ కళాశాల జియాలజీ విభాగం పరిశోధక విద్యార్థి కె శివప్రసాద్‌కి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఎమ్ దామ్లా నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విభాగ ఆచార్యులు టి మధు మార్గదర్శకత్వంలో 'ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లాలోని పెద్దవాగు నదీ పరీవాహక ప్రాంతంలో రిమోట్ సెన్సింగ్ , జీఐఎస్ పద్ధతులను ఉపయోగించి హైడ్రోజియోలాజికల్ అంశాల సమగ్ర అధ్యయనం' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. శివ ప్రసాద్‌కి డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఎన్ఎస్ఎస్ బ్యూరో, హాస్టల్స్, గ్రామీణాభివృద్ధి సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవలో భాగంగా 'గ్రీన్ టీమ్'ను ప్రారంభించారు. ప్రత్యేక అతిథి ఎస్వియూ పూర్వ ఉపాధ్యక్షులు ఆచార్య ఆర్ రామమూర్తి మాట్లాడుతూ కెమికల్స్ ద్వారా పండించే పంటల వల్ల భూమికి, సమాజానికి నష్టం కలుగుతుందని, ప్రకృతి సిద్ధమైన వ్యవసాయ పద్ధతుల వల్ల మంచి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవచ్చని, నేటి యువతరం ఈ పద్ధతులను అనుసరించాలని కోరారు. సంక్షేమ సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టరు గంగాధరం మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ తయారీ విధానం గురించి వివరించారు. కోఆర్డినేటర్ ఆచార్య విద్యావతి 'గ్రీన్ టీమ్' ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రాక్టికల్ గా వివరిం చారు. గ్రీన్ టీమ్ విద్యార్థులు వాళ్ళు చేస్తున్న వ్యవసాయంపై పవర్ పాయింట్ ప్రజెంటే షన్ చేసి చూపిం చారు. తర్వాత విశ్వవిద్యాలయం వసతి గృహాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు మాధవి, యువశ్రీ, హేమావతి , రుక్మిణి, పద్మ, వజీహాభాను, విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

పాఠశాలకు వితరణ

ప్రజాశక్తి - పుత్తూరు, టౌన్ : మున్సిపల్ పరిధిలోని పిళ్లారిపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాయాలజీ ఉపాధ్యాయురాలుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన జయ శ్రీ 10 వేల రూపాయలను శుక్రవారం పాఠశాల అభివృద్ధికి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి ముని లక్ష్మి, పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సి పుష్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసిపి నుండి జనసేనలో చేరిక



జనసేనలో చేరిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కొత్తపాళెం పంచాయతీకి చెందిన పలువురు వైసిపి నాయకులు శుక్రవారం జనసేనలో చేరారు. మండలంలోని కొత్తపాళెం పంచాయతీ సర్పంచ్ కె సుబ్బరత్నమ్మ భర్త కె హరిప్రసాద్, పార్లపల్లి పంచాయతి సర్పంచ్ ఎన్ వెంకటస్వామి కుమారుడు ఎన్ చలపతితో పాటూ సుమారు 50 మంది వైసీపీ కార్యకర్తలతో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టరు పసుపులేటి హరిప్రసాద్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొప్పల లావణ్యకుమార్, మండల అధ్యక్షుడు బాషా సమక్షంలో జనసేనలో చేరారు. వారికి హరిప్రసాద్ ఆపార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. హరి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం దిశగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కష్టపడుతున్నారని ఆయన నాయకత్వంలో పనిచేయడానికి చాలా మంది పార్టీలో చేరుతున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో పార్లపల్లి పంచాయతీ నాయకులు కొత్తపాలెం గ్రామ పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

గంజి మాధవయ్యకు సన్మానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ డైరెక్టరుగా ఎంపికైన సందర్భంగా గంజి మాధవయ్యకు పుత్తూరు పట్టణ టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్‌ధనపాల్, 12వ వార్డు అధ్యక్షులు మధు, చిత్తూరు పార్లమెంట్ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం చెంచయ్య, ఐటిడిపి కోఆర్డినేటర్ ఈశ్వర్ యాదవ్, 19వ వార్డు అధ్యక్షులు ఉమా శంకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కోట గజపతి, శ్రీరాములు శుక్రవారం శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్ మాట్లా డుతూ గంజి మాధవయ్య పార్టీకి చేసిన కృషి ఫలితం వల్లే నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ కృషితోనే పదవి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గంజి మాధవయ్యను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ఉచిత కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు రాస్ ప్రాంతీయ కార్యాలయంలో శంకర్ నేత్రాలయ, చెన్నై హాస్పిటల్ ఆధ్వర్యంలో రాస్ మహిళా పొదుపు సంఘాల సభ్యులకు శుక్రవారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ నేత్రాలయ అధికారి వెంకటముని మాట్లాడుతూ 'రాస్ సేవలు ప్రశంసనీయమని వైద్య పరీక్షలు, కంటి ఆపరేషన్లు, వృత్తి శిక్షణ వంటివి నిర్వహిస్తున్నారని కొనియాడారు. కంటి వైద్య పరీక్షలు, ఉచితంగా ఆపరేషన్‌లు నిర్వహించడం సంతోషకరమన్నారు. రాస్ సంఘాలు సభ్యులకే కాకుండా వారి కుటుంబ సభ్యులకు ఉపయోగకరంగా వుందన్నారు. ఉచిత కంటి వైద్య పరీక్షలకు 150 మంది హాజరయ్యారని, 16 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశామని, వీరికి అక్టోబర్ 2వ తేది చెన్నై శంకర్ నేత్రాలయ హాస్పిటల్లో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ నేత్రాలయ వైద్యులు అరవింద్, వెంకటముని, రాస్ సిబ్బంది ప్రకాష్, ఏకాంబరం, దివాకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శంకర్‌నేత్రాలయ అధికారి వెంకటముని

క్రైం న్యూస్

ఆటోను ఢీకొన్న ఆర్‌టిసి బస్సు

ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆర్‌టిసి బస్సు ఆటోను ఢీకొన్న ప్రమాదంలో ఆటో ప్రయాణికులు ఐదుగురు గాయపడిన సంఘటన శుక్రవారం పట్టణంలో చోటు చేసుకుంది. టూ టౌన్ పోలీసుల కథనం మేరకు.. స్థానిక కాగితాలపురం హరిజనవాడకు చెందిన వెంకటాచలం తన ఆటోలో ఆరుగురు ప్రయాణికులను ఎక్కించుకుని ఆర్‌టిసి బస్టాండ్ వైపు వెళుతుండగా తెట్టు వద్ద నెల్లూరు నుంచి తిరుపతి వైపు వెళుతున్న వాకాడు ఆర్టీసీ డిపోకు చెందిన ఎక్స్ ప్రెస్ వెనుక నుంచి వేగంగా ఢీకొంది. ఈ ఘటనలో ఆటో బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న ఐదుగురు గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో క్షత గాత్రులను చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో జైహింద్ పురానికి చెందిన చిన్నమ్మ, సున్నపు అరుంధతివాడకు చెందిన ఇంద్ర, ఆటో డ్రైవర్ వెంకటాచలం, విజయ, సుగుణలు ఉన్నారు. వీరిలో చిన్నమ్మ, ఇంద్రల పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు సిఫార్సు చేశారు. సీఐ వెంకటేశ్వర్లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏపీఎం చంద్రకళ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు మండల మహిళ సమాఖ్య ఎపిఎంగా ఎస్ చంద్రకళ, సిసిలు సుబ్రహ్మణ్యం, నాగేంద్ర కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతం లో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఏపీఎం వనిత పుత్తూరు రూరల్‌కు పులికుద్రం క్లస్టర్ సిసి పరుశురాం విజయపురానికి, రామాపురం క్లస్టర్ సిసి ఉష కార్వేటినగరానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం సహాయక మహిళ సంఘాల సభ్యులు నగదు రహిత లావాదేవీలపై పూర్తి దృష్టి సారించాలన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా నింద్ర మండలం నుంచి వచ్చానని వారు తెలిపారు. విజయపురంలో విధులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యం, రామాపురం క్లస్టర్, నారాయవణం మండలం నుంచి బదిలీపై వచ్చిన నాగేంద్ర కుమార్ పులికుంద్రం క్లస్టర్ సిసిగా బాధ్యతలు చేపట్టారు.

దొరవారిసత్రం: దొరవారిసత్రం మండలం ఏపిఎంగా మునిరాజా శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈయన పెళ్లకూరు మండలంలో గత ఐదేళ్లగా పనిచేసే సాధారణ బదిలీలో భాగంగా దొరవారిసత్రం మండలానికి ఏపీఎంగా నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న పద్మావతి ఓజిలి మండలంలోని వెలుగు ప్రాజెక్ట్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

ఫ్రీజర్ వితరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి గూడూ రు ఎమ్మెల్యే సునీల్ కుమార్ సోదరుడు సురేష్ కుమార్ ఆయన తండ్రి పెంచల య్య జ్ఞాపకార్థం 85 వేల రూపాయలు విలువ చేసే ఫ్రీజర్‌ను శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా బేగం మాట్లాడుతూ ఆస్పరిలో సమస్యలను గుర్తించి ఎమ్మెల్యే సునీల్ కుమార్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు ఆయన సొంత నిధులతో సదుపాయాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఫ్రీజర్ అందించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజా, టిడిపి నాయకు లు సురేష్ కుమార్ ప్రణీత్ యాదవ్, వేముల సునీల్, ఓం ప్రకాష్ మువ్వా చరణ్, దయాకర్ , అరుణ్, శ్రీనివాసులు , వెంకట సాయి , శ్రీకాంత్ పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 22 మంది ఎంపిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడప్, డిఆర్‌డిఎ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో 22 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ముఖ్య అతిథులుగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి కోటేశ్వరయ్య. వైస్ ప్రిన్సిపాల్, వీరయ్య, ఏపీ ఎస్ ఎస్‌డిసి జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి చైతన్య, సందీప్ జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి లోకేష్, టి నరసింహులు, కళాశాల ఎస్‌పి ఓసి, స్కిల్ హబ్ కోఆర్డినేటర్స్ రసూల్, సిసింద్రి, అబ్దుల్ అజేష్ అధికారులు పాల్గొనారు. ఈ జాబ్ మేళాలో వివిధ బహుళ జాతీయ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ జాబ్ మేళాలో సుమారు 56 మంది హాజరుకాగా వారిలో 22 మంది ఉద్యోగాలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రారు జివికొండారెడ్డి బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న సబ్ రిజిస్ట్రారు కొండారెడ్డి

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి): చంద్రగిరి సబ్ రిజిస్ట్రారుగా కొండారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా శ్రీకాళహస్తిలో సబ్ రిజిస్ట్రారుగా పని చేస్తున్న జివికొండారెడ్డి చంద్రగిరికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న మోహన్ బాబు నగరి సబ్ రిజిస్ట్రారుగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ రిజిస్ట్రారు జివి కొండారెడ్డిని డాక్యుమెంట్ రైటర్లు దుశ్శాలువతో సన్మా నించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లా డుతూ రైతులకు, పేద మధ్య తరగతి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తా మని తెలిపారు.

గృహ నిర్బంధంలో వైసిపి నాయకులు

ప్రజాశక్తి -వరదయ్యపాలెం: మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి తిరుమల యాత్రకు సంఘీభావంగా వెళుతున్న రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ మాజీ డైరక్టర్ బొప్పన తిలక్ బాబును శుక్రవారం పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేసి నోటీసులు అందించారు. పోలీసుల వైఖరిని ఖండించిన తిలక్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అప్రజాస్వామికం దుర్మార్గ చర్యగా ఆయన అభివర్ణించారు.

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE, TIRUPATI
E.P.NO. 27/2018,
O.S.NO.828/2014

P.S.Kumar .... D.Hr
V/s
R.S. Subha @S.A.Annamary and others ... J.Dr

Notice Under Order XXI Rule 46 CPC to the J.Dr.No.4

To,
S.A.Madhan Raj, S/o. Late R. Selvaraj, D.No. 18-126, Jyothi Nagar, Renigunta Town and Mandal, Tirupati Dist.,

Please take notice in the above E.P. and the same is posted to 21.10.2024 for your appearance and you have to appear before said the court on that day, either by yourself or through your advocate at about 10:30 am or else you will be set exparte and the case will be proceeded in your absence.

Date of Hearing : 21.10.2024

G.TIRUMALA REDDDI
Advocate for D.Hr
9963918447

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE, GUDUR
O.S NO 55 / 2022

Yaddala Srihari Reddy ...Plaintiff
V.S
1.Bellamkonda Sandyarani and others ...Defendants

To
D 5: Bellamkonda.Vajramma, Wife of late Krishnaiah, Batla Kanupuru Village, Ozili Mandal, Tirupathi Dist.,

Whereas the plaintiff filed the suit against you and other defendants for recovery of amount basing on the promissory note executed by deceased borrower by namely Bellamkonda Viswanadham in favour of the plaintiff out of the estate of deceased Bellamkonda.Viswanadham which are in the hands of the defendants. As such you are being a defendant No 5 in the suit hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on 1-11-2024 at 10-30 a.m to answer the claim and as he day fixed for your appearance is appointed for the final disposal of the suit, you must be prepared to produce on that day all the witness upon whose evidence and all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence

S.Gangi Reddy M.A,B.L
Advocate for the plaintiff

'హలో గోద్రెజ్' హెల్ప్ లైన్ ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: భారతదేశంలోని అతిపెద్ద, వైవిధ్యభరితమైన ఆహార, వ్యవసాయ-వ్యాపార సంస్థలలో ఒకటైన గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (జిఏవిఎల్), పంట రక్షణకు వాస్తవ -సమయంలో ఫోన్ కాల్ ద్వారా నిపుణుల సలహాలను అందించడానికి, బహుభాషా వ్యవసాయ సలహా హెల్ప్‌లైన్ 'హలో గోద్రెజ్'ను ఇటీవల ప్రారంభించినట్లు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్ సింగ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరితో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎనిమిది ప్రాంతీయ భాషల్లో హిందీ, మరాఠీ, కన్నడ, తెలుగు, తమిళం, బెంగాలీ, పంజాబీ, ఇంగ్లీషు భాషల్లో రైతులకు అందుబాటులో ఉండేలా రూపొందించిన ఈ కొత్త కార్యక్రమం, రైతులకు పూర్తి చేయూత అందించటం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచాలనే కంపెనీ ప్రయత్నాలకు అనుగుణంగా, రైతులకు అవసరమైనప్పుడల్లా ఒక్క కాల్ దూరంలో అందుబాటు ఉంటుందన్నారు.

మంచి దిగుబడి కోసం సరైన సమయంలో సరైన పరిష్కారాల లభ్యత, వినియోగం తప్పనిసరి అయినందున, వాస్తవ సమయంలో వ్యక్తీకరించిన పరిష్కారాలను అందించడం ద్వారా రైతులు, వ్యవసాయ నిపుణుల మధ్య అంతరాన్ని తగ్గించడంలో 'హలో గోద్రెజ్' మాకు సహాయం చేస్తుంది.' అన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, చీడపీడల బెడద రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ఇలాంటి నిరంతరంగా అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ పరిస్థితుల మధ్య, రైతులు తాజా పంట రక్షణ పరిష్కారాలను, వారు ఇష్టపడే భాషలో వ్యక్తీరించిన మార్గ దర్శకాలను పొందేందుకు వీలు కల్పించడం ఇప్పుడు తక్షణ అవసరం. 'హలో గోద్రెజ్' ద్వారా భారతదేశం అంతటా రైతులు ఇప్పుడు మా వ్యవసాయ నిపుణుల బృందం నుండి ప్రత్యక్ష సంభాషణ ద్వారా వాస్తవ సమయంలో సలహాలను పొందవచ్చు. పర్యావరణ అనుకూల లాభదాయకమైన వ్యవసాయం వైపు వారి ప్రయాణంలో, భారతీయ రైతులకు అత్యంత విశ్వసనీయ భాగస్వామిగా ఉండాలనే కంపెనీ లక్ష్యం అని తెలిపారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ విస్తృతమైన అనుభవం, ఖ్యాతి పై ఆధారపడి, రైతులతో బలమైన, నమ్మకమైన సంబంధాలను ఏర్పరచుకోవడం, వ్యవసాయ రంగంలో దాని నాయకత్వాన్ని పటిష్టం చేయడం ద్వారా విశ్వసనీయ వ్యవసాయ సమాచారం కోసం గో-టు సోర్స్‌గా మార్చడం ఈ కార్యక్రమ లక్ష్యం' అని వెల్లడించారు. గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ వద్ద క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్ కె తెలిపారు. హెల్ప్‌లైన్ నెంబర్ : 022 2519 4491 ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావాలి

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకొచ్చి వారిని ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ మునిరాజులు పేర్కొన్నారు. బిఎన్ కండ్రిగలో స్కీం వర్కర్లు ఆ సంఘటితరంగ కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నేతలు రమేష్ మునిరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా స్కీం వర్కర్లను వేధిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు మానుకోవాలని సూచించారు. స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి ధరలకు అనుగుణంగా వారికి వేతనాలు పెంచాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో మండలంలోని అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు, బిల్డింగ్ వర్కర్స్, సంఘమిత్రలు, ఆటో వర్కర్స్, హమాలీలు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

సిఐటియు మండల కన్వీనర్‌గా బాల గురవయ్య

బిఎన్ కండ్రిగ సిఐటియు మండల కన్వీనర్‌గా టి బాలగురవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా నాయకులు రమేష్ మునిరాజులు తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు నాగలాపురం నాగరాజు పాల్గొన్నారు.

'యువ ఆపద మిత్ర' శిక్షణకు ఆహ్వానం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థలో శిక్షణ పొందిన రోవర్లు, రేంజర్లు(18-40 సంవత్సరాల వయస్సులోపు యువతియువకులు) యువ ఆపద మిత్ర శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యాలయ కమిషనర్ టి రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ సమీప ప్రాంతాలలో ప్రకృతి వైపరీత్యాలు (వరదలు, భూకంపాలు, సునామీ) వంటివి సంభవించినప్పుడు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థతో పాటు సహాయ చర్యల్లో పాల్గొనేందుకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ యువతీ, యువకులైన రోవర్, రేంజర్లకు వారం రోజుల పాటు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఈ శిక్షణ పూర్తి చేసిన రోవర్, రేంజర్లకు రూ.10 వేలు, అత్యవసర పరికరాల కిట్ ఉచితంగా అందిస్తారన్నారు. రోవర్, రేంజర్లకు మూడు సంవత్సరాల లైఫ్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల రోవర్లు, రేంజర్లు ఈ నెల 30 లోపు గూగుల్ ఫారం ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. 949475064, 9963981617 నెంబర్లను సంప్రదించాలన్నారు.

సుధాకర్ ప్రసాద్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి -రామచంద్రాపురం: ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ టి సుధాకర్ ప్రసాద్ వర్ధంతిని స్థానిక తహశీల్దారు కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సుధాకర్ ప్రసాద్ చిత్రపటానికి తహశీల్దారు వెంకటరమణ, డిప్యూటీ తహశీల్దారు అన్వర్ బాషా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తహశీల్దారు వెంకటరమణ మాట్లాడుతూ టి సుధాకర్ ప్రసాద్ రెవెన్యూ ఉద్యోగుల పక్షపాతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ కృష్ణమ్మ, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీ నారాయణ, వీఆర్వోలు సతీష్ పాల్గొన్నారు.

సర్వమత సమ్మేళనమే హిందూమతం : చెవిరెడ్డి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: సర్వమత సమ్మేళనమే హిందూ మత సారం అని టిటిడి మాజీ పాలక మండలి సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. తుమ్మలగుంటలోని ఆయన నివాసంలో శుక్రవారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీవారిపై భక్తి విశ్వాసాలతో జగనన్న అనేకసార్లు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారని, ముఖ్యమంత్రి హోదాలో స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి తన హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 3,250 నూతన ఆలయాలు నిర్మించాలని, 540 దళిత గ్రామాలలో దేవాలయాలు ఏర్పాటు చేశారని వెల్లడించారు. అలాంటి వ్యక్తిని డిక్లరేషన్ అడగడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డ్ మోహిత్ రెడ్డి పాల్గొన్నారు.